
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
మంగళవారం 25.02.2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రాజకీయాలు, సామాజిక
అంశాలపై అవగాహన ఉండి..
రాయగల వారికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

- కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదంటూ ప్రజలు తేల్చి చెప్పారన్నారు
- ప్రజలు తిరస్కరించినా.. కేసీఆర్‌లో మార్పు రాలేదు
- రాష్ట్రంతో పేగుబంధం తెంపుకుంటూ పార్టీ పేరు కూడా మార్పు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పార్టీకి, ఆ పార్టీ నేతలకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత లేదు
- నిజామాబాద్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముఖ్యమంత్రి

2లో



# రాష్ట్ర ప్రభుత్వంపై కేసీఆర్ కుట్ర


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- పాలనపై సోయిలేని సీఎం పర్సెంటేజీలపై ఉన్న దృష్టి పాలనపై లేదు
- ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతులు ఆత్మహత్య

3లో






## ముఖ్యమంత్రి సభలో నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కూచాడి

కలంజ్యోతి, నిర్మల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పట్టభద్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూచాడి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజలు మార్పు కోరుకోవడంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

రేపు కోనాపురం శ్రీలక్ష్మి నరసింహస్వామి గుట్టపై

# మహా శివరాత్రి ఉత్సవాలు

కలంజ్యోతి, చెన్నారావుపేట : వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని కోనాపురంలో గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కమిటీ వెల్లడించింది. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా కోనాపురం గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగే జాగరణ ఉత్సవాలకు జిల్లా ప్రజలందరూ హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటీ కోరింది. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం తరుపున తగిన ఏర్పాట్లు చేశామని వెల్లడించింది. జాగారం ఉండే భక్తులకు తాగునీరు, పండ్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొంది. రాత్రికి గుట్టపై సంస్కృతిక కార్యక్రమాలు, పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసిన పలు ప్రదర్శనలు చేయనున్నట్లు వివరించింది. ఉత్సవాలకు ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని దేవస్థానం కమిటీ విజ్ఞప్తి చేసింది.



# 50 ఏళ్ల బీసీల కల నెరవేరింది

### జల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వంగపండ్ల చిన్నరాజు



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణనతో 50 ఏళ్ల బీసీల కల నెరవేరిందని వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగపండ్ల చిన్నరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణతో కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు కుల గణన చేపట్టినట్లు గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని కులాలకు సమన్యాయం జరగాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ కులాల జనాభాను ప్రజల ముందు ఉంచిందన్నారు. 50 సంవత్సరాలలో ఎవరూ చేయని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడితే.. ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానికి బీసీ సంఘాలు కూడా తందానా అంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కులగణన చేసినందుకు పొగడకపోగా బీసీ ప్రజలకు అన్యాయం చేసే పని అని ప్రతిపక్షాలు తమ భుజాలపై వేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులకు సహకరించాలని చిన్నరాజు హితవు పలికారు.

# పట్టభద్రుల అభ్యర్థి హేమలత పటేల్‌ను గెలిపించాలి

### సంగారెడ్డి జిల్లా మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం కన్వీనర్ వనరిగారి వీరేశం



**కలంజ్యోతి, నర్సాపూర్ :** కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి హేమలత పటేల్ ను గెలిపించాలని సంగారెడ్డి జిల్లా మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం కన్వీనర్ వనరిగారి వీరేశం కోరారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ బీసీ వర్గానికి చెందిన సోదరులు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి హేమలత పటేల్ ని గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఖాళీలను, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి హేమలత కృషి చేయనున్నట్లు తెలిపారు.



# ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా ఎలవేణి రమేష్

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** ముదిరాజ్ సంఘం ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా ఎలవేణి రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం, జిల్లా ఉపాధ్యక్షుడు గొడుగు నర్సయ్య, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు కూనవేని బాలరాజు, ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు కంకటి ప్రభాకర్, పల్లె రాజశేఖర్, ఎంద్ర చందన్, రేగుల కార్తీక్, మండల వివిధ గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వంపై కేసీఆర్ కుట్ర



**కలంజ్యోతి, నిజామాబాద్ :** మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవెల్లిలోని తన ఫామ్‌హౌజ్‌లో కూర్చుని తమ ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అవసరం రాష్ట్రానికి లేదంటూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తేల్చి చెప్పారన్నారు. చేసిన ఘనకార్యం, అవినీతి చాలని ఇక ఫామ్‌హౌజ్‌లో విశ్రాంతి తీసుకొమ్మని ప్రజలు తీర్పునిచ్చారని సీఎం ఎద్దేవా చేశారు. సోమవారం నిజామాబాద్ లో సీఎం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు తిరస్కరించినా.. కేసీఆర్‌లో మార్పు రాలేదని మండిపడ్డారు. రాష్ట్రంతో పేగుబంధం తెంపుకుంటూ పార్టీ పేరు కూడా మార్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పార్టీకి, ఆ పార్టీ నేతలకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత లేదన్నారు. ఏ అభ్యర్థికి ఓటెయ్యాలని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా చెప్పుకునే ఆ పార్టీలో పోటీ చేసే అభ్యర్థులే లేరన్నారు. అసలు బీఆర్ఎస్ పార్టీకి రాజకీయ పార్టీగా చెప్పుకునే అర్హతే లేదని ఎద్దేవా చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఉద్యోగమైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చాకే 55,163 నియామకాలు చేపట్టామని సీఎం వివరించారు. గ్రామీణ యువతి యువకుల్లో ఉండే నైపుణ్యాలను బయటి తీసేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. క్రీడల్లో యువత రాణించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ సాధనలో పట్టభద్రులదే కీలక పాత్ర అని సీఎం వ్యాఖ్యానించారు. మేలు చేసేదెవరు.. సమస్యలు ఆలకించనిది ఎవరో తేల్చుకుని ఆలోచించి ఓటెయ్యాలని పట్టభద్రులను కోరారు. టాటా కంపెనీతో ఒప్పందం నిజమైతే కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని కోరారు. స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా పథకంలో భాగంగా ఏడాది రూ.6 వేల సాయం, ఉచిత కరెంట్, ఉచిత నీరు, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చింది నిజమైతేనే కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేయ్యాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



# మహిళా సాధికారతకు చేయూతనివ్వాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** మహిళా సాధికారతకు బ్యాంకులు చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బ్యాంక్ అధికారులను కోరారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 28 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఉన్నతి కోసం బ్యాంకులు ఎన్నో రకాల సదుపాయాలను కల్పిస్తున్నాయని తెలిపారు. మహిళలకు సంబంధించి ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న అన్ని రకాల పథకాలపై మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సంఘాలకు చేయూతనివ్వడానికి ఎన్నో పథకాలు ఉన్నాయని, మహిళా సాధికారత సాధించడానికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మహిళలకు పొదుపుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 25న మంగళవారం 2కే రన్ నిర్వహించాలని, యువత, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్డీఓ రత్న కళ్యాణి, డీఆర్డీఓ విజయలక్ష్మి, డీఈఓ రామారావు, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డీఎంహెచ్ఓ రాజేందర్, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీహెచ్ఎస్ఓ రమణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సంతోష్ మల్టీస్పెషలిస్ట్ డెంటల్ క్లినిక్ వార్షికోత్సవం

### హాజరైన నర్సాపురం ఎమ్మెల్యే సునీతారెడ్డి

**కలంజ్యోతి, నర్సాపూర్ :** తూప్రాన్ పట్టణంలో సంతోష్ మల్టీ స్పెషలిస్ట్ డెంటల్ క్లినింగ్ వార్షికోత్సవంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంతోష్ మల్టీ స్పెషలిస్ట్ డెంటల్ క్లినిక్ వార్షికోత్సవానికి తనను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. డెంటల్ క్లినిక్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు.



కలంజ్యోతి 3
మంగళవారం 25.02.2025 Local News

# రేవంత్‌కు కేసీఆర్ ఫోబియా

**కలంజ్యోతి, మహబూబాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్ లో నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని వివరించారు. మహబూబాబాద్ జిల్లాలో సోమవారం పర్యటించిన ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని చెప్పారు. మైక్ పట్టగానే రేవంత్ రెడ్డికి కేసీఆర్ ను తిట్టడం మినహా ఇంకో ఆలోచనే రావడం లేదన్నారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్, మంచిర్యాల వెళ్లారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్నిటెన్ పర్సెంట్ సర్కార్ అని పిలుస్తున్నారని చెప్పారు. పలానా చోట పర్సెంటేజీ ఇస్తే పని చేస్తున్నారని కొంత మంది చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన జరగడం లేదని స్పష్టం చేశారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వడంలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. పీఆర్ స్టంట్ల మీద ఉన్న సోయి ప్రజలకు పనిచేయడంలో లేదని కవిత దుయ్యబట్టారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దన్నారు. బస్సుల సంఖ్య పెంచాలని, అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని సూచించారు. సీఎం హామీ ఇచ్చినట్లుగా ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మొదలుపెట్టిన



పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. కేవలం రాజకీయం తప్ప పరిపాలనపై రేవంత్ సర్కారుకు శ్రద్ధ లేదన్నారు. మిర్చి రైతులు కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఇదే పరిస్థితి ఏర్పడితే మద్దతు ధర కోసం చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు..కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ సోయి లేదని మండిపడ్డారు.

### పాలన వదిలి రాజకీయం..

ఎస్ఎల్బీసీ సొరంగం కూలిపోతే దాన్ని సందర్శించే సోయి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రజలకు ఏం చేశారని ప్రచారానికి వెళ్లారని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ ఎవరికీ పూర్తిగా కాలేదని, రైతుభరోసా గ్రామాల్లో చాలా మందికి రాలేదని చెప్పారు. ఋణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్వింటాలు మిర్చికి రూ. 25 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చినప్పుడు చేస్తామన్న సాయాన్ని ప్రభుత్వం చేయలేదని గుర్తు చేశారు. వరద బాధితులకు ఇళ్లు ఇస్తామని నమ్మించి ఇప్పటికి మాట నిలబెట్టుకోలేదన్నారు. వరదలొచ్చినా, కన్నీళ్లిచ్చినా, కష్టాలొచ్చినా అండగా ఉండేది గులాబీ జెండాయే అని కవిత స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి చెందిన మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## దొంగతనం కేసులో జైలుశిక్ష

**కలంజ్యోతి, జగిత్యాల :** ట్రాక్టర్ల బ్యాటరీల దొంగతనం కేసులో నలుగురు నిందితులకు 6 నెలల జైలు శిక్ష కోరుట్ల జడ్జి ఎంఎస్ పావని విధించారు. కథలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇప్పపెల్లి గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు తమ యొక్క ట్రాక్టర్ల తో పొలాలు దున్ని రాత్రి అనగా గత ఏడాది పొలం పక్కన నిలిపి వెళ్ళగా మూడు ట్రాక్టర్ల బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన కథాలపూర్ ఎస్.ఐ నవీన్ కుమార్ తన సిబ్బందితో కలిసి ట్రాక్టర్ల బ్యాటరీలను దొంగలించిన నలుగురు నిందితులు సురేష్, గంగా ప్రసాద్, ఆసిఫ్, ఖదీర్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చారు. కోర్టులో ఏపీపీ ప్రణయ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ గణేష్ కోర్టు కి సాక్షాదారాలు అందించగా కేసును విచారణ జరిపిన జడ్జి నలుగురు నిందితులకు 6 నెలల జైలు శిక్ష విధించారు.

## అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు శిక్ష

**కలంజ్యోతి, జగిత్యాల :** విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి 20 రోజుల జైలు శిక్ష, రూ.26000 జరిమానా విధించారు. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన కేసులో, ధర్మపురికి చెందిన ఒడ్డేటి చంద్ర తేజ విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా సైగలు చేస్తూ, వెంటబడి వేధించిన కేసులో జైలు శిక్ష, జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి నీలిమ తీర్పునిచ్చారు.



## రోడ్డు పనులు పరిశీలన

**కలంజ్యోతి, నర్సాపూర్ :** సంగారెడ్డి జిల్లా శివంపేట మండలం పరిధిలోని చండీ ఉసిరికపల్లి నుండి వెల్దుర్తి వరకు నూతనంగా నిర్మిస్తున్న రహదారి పనులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. రోడ్డు వేసేటప్పుడు సరైన మెటీరియల్ వాడాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హరికృష్ణ, మాజీ జెడ్పీటీసీ పబ్బ రమేష్, మాజీ జెడ్పి కోఆప్షన్ నెంబర్, మన్సూర్ టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


## కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణతో
# తెలంగాణ దేశానికే రోల్ మోడల్

### పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి

**కలంజ్యోతి, గీసుగొండ :** కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణతో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ గా నిలువనుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. హన్మకొండ భవానినగర్ లోని ప్రకాశ్ రెడ్డి నివాసంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలు, డివిజన్లలోని సమన్వయ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కులగణన సర్వే చేసిన తీరుపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో చేసిన తీర్మానంపై గ్రామాల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. గ్రామ, వార్డులలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ



కార్యక్రమాలపై చర్చించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించాలన్నారు. ప్రజాప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని రేవూరి సూచించారు.





## పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఇంటర్మీడియట్, పదో తరగతి బోర్డు పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 6571 మంది ప్రథమ సంవత్సరం, 6562 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం 13133 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలలో 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డీఈఓ పి.రామారావు, డీఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లు, పోస్ట్ మాస్టర్ వెంకటరావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ విజయవంతం

### ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అధికారులకు ప్రశంసా పత్రాలు



**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లాలో ఆపరేషన్ స్మైల్ 11వ విడతలో 66 మంది బాలకార్మికులకు విముక్తి లభించిందని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల తెలిపారు. ఈ మేరకు ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆప రేషన్ స్మైల్ లో జిల్లా వ్యాప్తంగా 66 మంది బాలలను గుర్తించినట్లు తెలిపారు. వారిని తల్లి దండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరే షన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వ యంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిం దని అన్నారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు
ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇందు లో 66 మంది బాలకార్మికులను గుర్తించగా, 64 మంది మగ పిల్లలు, ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ 66 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 30 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఉపేంద్రరెడ్డి, రాజేష్ మీనా, సీడీపీవో నాగలక్ష్మి, వాహిద్, రాజలింగు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### జగిత్యాల కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :**



మెదక్‌నిజామాబాద్‌కరీంనగర్‌ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. పోలింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలసి ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పీఓ,ఏపీఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు మధుసూదన్, జివాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాగా, పోలింగ్ సందర్భంగా నేటితో ప్రచారం నిషేధించినట్లు కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ ఉంటుందన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ రోజున ప్రైవేట్ ఉద్యోగులు, కార్మికులకు వెసులుబాటు కల్పిస్తూ ప్రత్యేక సాధారణ సెలవుగా ప్రకటించారు.

## వైద్యనాథేశ్వర స్వామి వారికి ఆభరణాలు

### అల్లం స్వప్నదేవి బాలకిషోర్ రెడ్డి విరాళం

**కలంజ్యోతి, గీసుగొండ :** ఎలుకుర్తి (హ) లోని అతిపురాతనమైన శ్రీగంగాభవాని సమేత వైద్యనాథేశ్వర స్వామి (శివ) ఆలయములోని కళ్యాణమహోత్సవానికి స్వామివారి ఆభరణాలకు రూ.54వేలను అల్లం స్వప్న దేవి బాలకిషోర్ రెడ్డి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి, వీరగౌని రాజ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ రడం శ్రీధర్, ఆలయ అర్చకులు మోహన్ శర్మ, బొడిగె శోభన్ బాబు, గుడిపెల్లి ఇంద్రసేనారెడ్డి, బొడిగె సదానందం, పూంద్రు జేపాల్ రెడ్డి, శిరిషె రాజేశ్వరరావు, శిరీషె శ్యామ్ సుందర్, చల్ల శ్యాం, చొక్కం శీను, బోయిని శ్రీను, కంచి కరణాసాగర్, వలిగె ప్రసాద్, ఐలోని జైపాల్ రెడ్డి, గట్ల భిక్షపతి, బొమ్మినేని అభి తదితరులు పాల్గొన్నారు.



# దగ్గరుండి బిర్యానీ తినిపిస్తారు



హీరోయిన్ మాళవిక మోహన్ 'ది రాజాసాబ్' గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్ధం నాకు నచ్చాయి' అని మాళవిక మోహన్ తెలిపారు. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూ వుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.

